




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 14 నవంబర్ 2025


### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..
# పొంచి ఉన్న ప్రమాదం...!

**పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు..**
**ఇబ్బంది లు పడుతున్న ప్రజలు**



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన న్యాల్కల్ లోని సాయిబాబా మందిర సమీపంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రజలు, భక్తుల ప్రాణాలను హరించే స్థితిలో ఉన్నాయి. ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోతున్నారు. గాలులు వీస్తున్న సమయంలో తీగలు ఒకదానికొకటి తగలడంతో షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని, కొన్నిసార్లు తీగలు తెగి నేలపై పడుతున్నాయని ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తులు పేర్కొంటున్నారు. విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ.. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా

పాత

మిగతా 2 లో..

### కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు
# ప్రగతిపై సమీక్షా

- మెదక్ పార్లమెంట్ సభ్యులు......మాధవనేని రఘునందన్ రావు.....
- అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయాలి.....
- జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు....
- 75 అంగన్వాడీ భవనాలు మంజూరు......
- వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలి....
- పెండింగ్ ఎంపి లాండ్ నిధుల వివరాలు ఇవ్వాలి......
- పురోగతిపై దృష్టి సారించాలి...
- ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా పెంచాలి.....
- దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు చేయాలి.....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు , పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి , పర్యవేక్షణ(దిశా) సమావేశం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన గురువారం రోజున ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ, గత దిశా సమావేశానికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్, గత ఎంపీల కాలంలో మంజూరైన నిధుల వివరాలు సమర్పించాలని, ఇప్పటికే 17వ లోకసభ పెండింగ్ బకాయిలు చెల్లించడం జరుగుతుందని, 16వ లోకసభ కు సంబంధించిన పెండింగ్ బిల్లుల




మిగతా 7 లో..

### కస్తూర్బా బాలికల అడ్వెంచర్ క్యాంప్‌కు
# కలెక్టర్ అభినందన

**ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**

..సంగారెడ్డి జిల్లా ,పుల్కల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు, సంగారెడ్డి మండలం లోని మంజీరా పర్యాటక కేంద్రంలో నిర్వహించిన ఒక రోజు అడ్వెంచర్ హంట్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతి సోయగాల మధ్య విద్యార్థినులు గుడారాలు వేసుకుని ఒక రోజు బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్వయంగా అడ్వెంచర్ క్యాంప్‌ను సందర్శించి విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి అడ్వెంచర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యసాహసాలు, ఆత్మవిశ్వాసం,

మిగతా 2 లో..

# రూ.50 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

**కంది మండలంలో రెవెన్యూ అధికారుల దూకుడు!**

**కంది, నవంబర్ 13 : మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా కంది మండలంలో ప్రభుత్వ భూముల అక్రమ కొనుగోలు, విక్రయాలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా కాశీపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 114లో గల రూ.50 కోట్ల విలువైన



మిగతా 2 లో..

# కస్తూర్బా బాలికల అడ్వెంచర్ క్యాంప్‌కు కలెక్టర్ అభినందన



(మొదటి పేజీ తరువాయి..)

బృందస్ఫూర్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి, వాటిని భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి. ఈ తరహా అనుభవాలు మీ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి అని విద్యార్థినులకు సూచించారు. అమ్మాయిలు, శక్తి, ధైర్యం, సాహసానికి పరిమితులు లేవు. నేటి సమాజంలో ఆడబిడ్డలు అంకితభావంతో ముందుకు సాగి, విద్య, ఉద్యోగం,వ్యాపారం వంటి ప్రతి రంగంలో ప్రతిభను నిరూపిస్తున్నారు. మహిళలు స్వయం ఉపాధి లేదా ఉద్యోగాల ద్వారా ఆర్థికంగా ఎదగడం దేశ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది అని తెలిపారు. ప్రకృతి వాతావరణంలో నిర్వహించిన ఈ అడ్వెంచర్ హంట్ కార్యక్రమం విద్యార్థినుల్లో ఉత్సాహం, మానసిక ప్రశాంతత, సృజనాత్మకతను పెంచిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభ , ఏం ఇ ఓ శంకర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు





# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం..!

(మొదటి పేజీ తరువాయి..)



స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడంతో పాటు తీగల ఎత్తును పెంచాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు, మూగజీవాలు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కిందికి వేలాడిన విద్యుత్ వైర్లను సరి చేయాలని పలువురు కోరుతున్నారు.



# రూ.50 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి..)

10.37 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం చేసుకునే చర్యలు ప్రారంభించారు.ఇదే మండలంలో కొద్దిరోజుల క్రితం చేర్యాల గ్రామంలో రూ.30 కోట్ల విలువైన ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు, ఇప్పుడు కాశీపూర్ భూకబ్జాపై దృష్టి సారించారు. విచారణలో ఈ భూమి గతంలో పేదలకు ప్రభుత్వం కేటాయించినదే కాగా, తరువాత వారు డబ్బు ఆశపడి ఎంఎన్ఆర్ యాజమాన్యానికి విక్రయించినట్లు తేలినట్టు సమాచారం.తహసీల్దార్ రవికుమార్ నేతృత్వంలో అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి, భూమిని తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులకు ఇప్పటికే స్థానికుల నుండి ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. “మరొకటి, రెండు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తాం” అని తహసీల్దార్ రవికుమార్ తెలిపారు.గత ఒక నెలలో కంది మండలంలోనే సుమారు రూ.80 కోట్ల విలువైన 16.37 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం, రెవెన్యూ శాఖ కట్టుదిట్టమైన చర్యలకు నిదర్శనంగా మారింది. భూముల ధరలు భారీగా పెరగడంతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా బాబులు ప్రభుత్వ భూములపై కన్నేసి అన్యాయంగా ఆక్రమిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రస్తుతం అధికారులు స్పీడుగా కొనసాగిస్తున్న స్వాధీనం చర్యలతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయనే మాట నిజం కాదని ఎవరూ అనలేరు.



# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**కల్హేర్ మేజర్ న్యూస్**


నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కర్రే పీరయ్య భార్య, అల్లికాన్ పల్లి గ్రామానికి చెందిన



అంజయ్య తండ్రి బాలయ్య రాపర్తి గ్రామానికి చెందిన పొన్న సాయిలు వదిన ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీ, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, శ్యామ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు




# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి కూతురి వివాహ కార్యక్రమానికి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి అలాగే నారాయణఖేడ్ పట్టణంలోని జీవన్ ఫంక్షన్ హాల్ లో ఎంజీ హుక్రాన గ్రామానికి చెందిన ఏఈ అశోక్ రెడ్డి కూతురి వివాహం గురువారం హెచ్ఆర్ ఫంక్షన్ హాల్లో మర్పల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి కూతురు వివాహం తుర్కాపల్లి గ్రామంలో ఎల్లయ్య కుమారుడు తుకారాం వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పండరి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు మల్గొండ, ప్రశాంత్ సాగర్, గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, మాజీ సర్పంచులు నవాబ్ పటేల్, ఈశ్వర్, పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, నాయకులు జనార్దన్ రెడ్డి, ప్రవీణ్ సెట్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# చైన్ స్నాచర్ ను పట్టుకున్న జోగిపేట పోలీసులు

**అందోల్ మేజర్ న్యూస్:**



జోగిపేట పోలీసులు 12 గంటల్లో గంటల్లోనే చైన్ స్నాచింగ్ కేసును చేధించారు.జోగిపేట పట్టణంలోని సత్యసాయి నగర్ లో ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం ఇంట్లో ఉన్న శంకరంపేట మణెమ్మ ను ఎవ్వరు లేని సమయంలో కంట్లో కారం చల్లి నాలుగు తులాల పుస్తెల తాడును దుండగుడు లేకెళ్ళాడు.దీంతో బాధితురాలి పిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ రోజు ఉదయం సీసీ కెమెరాలా ఆదరంగా బ్రహ్మణపల్లి చౌరస్తాలో అదే గ్రామానికి చెందిన జనుముల నవీన్ ను అరెస్ట్ చేశారు.దీంతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు నేరం ఒప్పుకోవడంతో జోగిపేట పోలీస్ స్టేషన్ లో సిఐ అనిల్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టీ వివరాలు వెల్లడించారు.బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జనుముల నవీన్ (28) డిప్లమా సివిల్ ఇంజనీరింగ్ చదివి పటాన్ చెరువులో ఓ ప్రవైట్ కంపెనీలో సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.జనుముల నవీన్ కు భార్య ఇద్దరు పిల్లలు.చెడు వ్యసనాలకు బానిసైన నవీన్ జోగిపేటకు వచ్చి రెక్కీ చేసాడు.సత్యసాయి నగర్ లో ఇంట్లో ఒంటరిగా ఉన్న మానేమ్మా ను గమనించాడు.వృద్ధురాలి మెడలో ఉన్న నాలుగు తులల బంగారు పుస్తెల తాడును వృద్ధురాలి కంట్లో కారం చల్లి లేకెళ్లాడు. లోపల రూమ్ ఉన్న కూతురు వెంకటలక్ష్మీ అడ్డుకోబోయిన ఆమెను తోసేసి ఫరార్ అయ్యాడు.దీంతో బాధితురాలి పిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుడిని సీసీ కెమెరాల ఆదరంగా అరెస్ట్ చేసి మీడియా ముందు జోగిపేట సిఐ అనిల్ కుమార్ వివరాలు వెల్లడించారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్ తెలిపారు గురువారం నాడు ఆయన పోలీస్ స్టేషన్లో ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రాయికోడ్ మండలంలోని పరిధిలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్లో వివిధ కేసులు, వివాదాలు రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గం అని అంటే సమస్యలను కోర్టుల్లో సంవత్సరాల పాటు లాగకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం ఉత్తమమని ఆయన సూచించారు. త్వరలో జరిగే లోక్ అదాలత్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

### జిన్నారం ఎస్ ఐ హనుమంతు

**జిన్నారం మేజర్ న్యూస్:**



15న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిన్నారం ఎస్ ఐ హనుమంతు అన్నారు. గురువారం ఆయన పోలీస్ స్టేషన్లో ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్లో వివిధ కేసులు, వివాదాలు రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. "రాజీమార్గమే రాజమార్గం" అని అంటే సమస్యలను కోర్టుల్లో సంవత్సరాల పాటు లాగకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం ఉత్తమమని ఆయన సూచించారు. త్వరలో జరిగే లోక్ అదాలత్లను మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి




**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో కొన్నిరోజుల క్రితందపాఠ్యపుస్తకాలు తరలించే క్రమంలో ఆటో బోల్తా పడిన సంఘటనలో విద్యార్థులు గాయపడిన విషయాన్ని కారణంగా చూపుతూ ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సీఆర్పీ లను టర్మినేట్ చేయడం దారుణమని సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని గురువారం కంప్యూటర్ ఆపరేటర్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ చారి డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు, కోఆర్డినేటర్ మోహన్,సీఆర్పీలు రాజు,దత్తు,మెసెంజర్ నిర్మల గురువారం మండల వనరుల కేంద్రం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు,రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ చారి మాట్లాడుతూ ప్రమాదానికి కారణం అయినా వారికి కాకుండా పైఅధికారి ఆదేశాలు పాటించి పుస్తకాలు ఇచ్చిన వారిని తక్కువ వేతనాలతో అంకితభావంతో సేవలందిస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఇలాంటి చర్యలు తీసుకోవడం దారుణమని,నిజానిజాలను వెలికితీసి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కల్హేర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవి గౌడ్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్ నాయకులు సుదర్శన్ పుట్టి సంగయ్య బాబ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు...ప్రతి రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు...అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ఇంకా ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినంత గన్ని బ్యాగులు, బరువులు, గోడౌన్ సౌకర్యాలు, తూకం పరికరాలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు...ధాన్యం కొలత, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, రైతులను ఎక్కడా ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ధాన్యం చెల్లింపులు ఆలస్యం కాకుండా బ్యాంకులతో సమన్వయం చేయాలని సూచించారు...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దలారి వ్యవస్థ లేకుండా చేసి, ధాన్యం ఉత్పత్తులో దేశానికి ఆదర్శనంగా తెలంగాణ నిలిచిందని అన్నారు.ఆలస్యం కాకుండా వెంటనే రైతుల ఖాతాలోజమ చెసిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ పాండు నాయక్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి ,మాజీ రైతు రైతు సమన్వయ సమితి చైర్మన్ అమరేందర్ రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు ,చిలమల్లన్న ,మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ ,అగ్రికల్చర్ ఏవో రమేష్ ,ఏఈఓ శ్రీదేవి ,కౌన్సిలర్లు పిల్లోడి వీరేశం ,సమీ ,తాజా మాజీ ఎంపీటీసీలు సుధాకర్ ,అహ్మద్ ,రవి ,శివకుమార్, అశోక్ ,మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, నవీన్ ,నరేష్ గౌడ్ ,దశరథ్ ,సంగన్న ,మానయ్య ,చంద్రన్న ,సళావుద్దీన్ ,సిద్దన్న ,నల్లోల్ల కుమార్ ,శేఖర్ ,రాములు నాయకులు నగేష్ కురుమ ,రాజశేఖర్ రెడ్డి ,శ్రీరాములుగౌడ్ ,గోపాల్ రెడ్డి ,శంభుప్రసాద్ ,శ్రీశైలం ,తొంటరాజు ,అక్షయ్ ,నయూమ్ తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కర్

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణాఖేడ్ నియోజికవర్గం పాలు గ్రామాలకు చెందిన సీఎం సహాయనిది చెక్కులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ఆదేశాల మేరకు గురువారం సీఎం సహాయనిది నుండి మంజూరైనా చెక్కులను లబ్ధిదారులకు



అందజేసిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ అందుకున్న వారిలో 1.9000 దామరంచ బషగౌడ్ తిమ్మనగర్ 2.24000 జంగం ఈశ్వర్ కుమార్, గోడంగావ్, 3.12000 ఎల్లంపల్లి సోమయ్య, టేక్మల్, 4.12000 ఎర్రోళ్ల లలిత, ముబారకపూర్, 5.35000 చింతదొడ్డి చిత్రమ్మ, సిద్దంగార్గ, 6.60000 చాకలి సాయిలు, తిమ్మనగర్, 7.60000 పోల్కం విఠల్ అంతర్ గామ ఈ కార్యక్రమంలో వారి వెంట నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్,మనోజ్ పటేల్, మధు, గౌస్ చిస్తి,రాంచదర్ తదితరులు పాల్గొన్నారు




# పాదయాత్ర స్వాములను కలిసిన శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి నుండి తిరుపతి కాణిపాకం అరుణాచలం మీదుగా శబరిమల వరకు పాదయాత్రగా వెళ్తున్న రాము గురుస్వామి ఆధ్వర్యంలోని పాదయాత్ర స్వాముల బృందాన్ని గురువారం తమిళనాడు రాష్ట్రంలోని వేదసందూర్ వద్ద జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి కలిశారు. కేవలం నడక ద్వారా ప్రయాణం చేసి దైవాన్ని దర్శిస్తే దాన్ని తీర్థయాత్ర అంటారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 1250 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న స్వాములను ఆయన అభినందించి ఆశీర్వదించారు.ఇంకా 250 కిలోమీటర్లు ప్రయాణం పూర్తి చేసుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని దిగ్విజయంగా సంగారెడ్డి చేరుకోవాలని మహేశ్వర శర్మ సిద్ధాంతి స్వాములకు తన ఆశీస్సులు అందజేశారు.



# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ లింగా రెడ్డి కుమార్తె యొక్క వివాహ వేడుకలు ఎన్ కన్వెన్షన్ హాల్ జరగగా అట్టి కార్యక్రమానికి గురువారం పాల్గొని మరియు రేగోడ్ మండల పరిధిలోని మార్పల్లి గ్రామనికి చెందిన పట్లోళ్ల బసి రెడ్డి కుమార్తె యొక్క వివాహ వేడుకలు హెచ్ఆర్ ప్యాలెస్ వేదికగా పాల్గొని మరియు న్యాల్కాల్ మండల కేంద్ర ఆప్తులు కీర్తిశేషులు సంగారెడ్డి కుమారుని వివాహ వేడుకలు శ్రీ కృష్ణ కన్వెన్షన్ హాల్ వేదికగా పాల్గొని, నారాయణఖేడ్ మండల పరిధిలోని ఎంజి హుక్రన గ్రామనికి చెందిన చెక్కే అశోక్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలు జీవన్ ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి సిద్ధ రెడ్డి మాజీ సర్పంచ్ నారా గౌడ్ సంగమేశ్వర సెట్, రాజేందర్ గౌడ్, రాధ కిషన్ సెట్, రఘుపతి రెడ్డి, దుర్గా రెడ్డి, శంకర్, శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, దత్తు రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నిబంధనల ఉల్లంఘనకు నోటీసులు తప్పవు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

సూర్య దినపత్రికలో సోమవారం ప్రచురితమైన "ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలపై నిబంధనల అతిక్రమణ" కథనానికి స్పందనగా జిల్లా స్థాయి అధికారులు కదిలారు. మల్కాపూర్ శివారులోని నేషనల్ హైవే పక్కన కొనసాగుతున్న ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలను డీఎల్పీఓ అనిత గురువారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ు "నిబంధనలకు విరుద్ధంగా, ప్రహరీ చుట్టూ ఖాళీ స్థలం వదలకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పార్కింగ్ సౌకర్యం లేకుండా హాల్స్ నిర్మించడం . గతంలో నిర్మించిన ఫంక్షన్ హాల్స్ రికార్డులను కూడా పరిశీలించి, నిబంధనల ఉల్లంఘన చేసిన యజమానులకు నోటీసులు జారీ చేస్తాము" అని హెచ్చరించారు. "సూర్య దినపత్రిక నిజాలను నిర్భయంగా నిర్మాణాల అక్రమతలను వెలుగులోకి తెచ్చింది. ప్రజా ప్రయోజనాల కోసం రాస్తున్న కథనాలకు ధన్యవాదాలు" అని డీఎల్పీఓ అనిత పేర్కొన్నారు. పరిశీలన కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, మల్కాపూర్ పంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో గత రెండు నెలల క్రితం ప్రధాన రహదారి పక్కనే మిషన్ భగీరథ మెయిన్ వాల్ కు క్యాప్ ను నామమాత్రంగా పెట్టేసి సంబంధిత అధికారులు సిబ్బంది చేతులు దులుపుకున్నారు. కాగా ఇప్పటివరకు వాటి చుట్టూ పెట్టిన రాళ్లను అలాగే వదిలివేయడంపై మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెడుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా మిషన్ భగీరథ సిబ్బంది అలసత్వాన్ని కనీసం ఉన్నతాధికారులు పర్యవేక్షించకపోవడం వారి పనితీరుకు పరాకాష్టగా భావిస్తున్నారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పనులకు సంబంధించి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యాన్ని విమర్శిస్తున్నారు. మిషన్ భగీరథ పనులు నాసిరకంగానే చేపడుతున్నారని ఇలాంటి సంఘటనలు చూస్తే అసలు విషయం బయట పడుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వారి సిబ్బంది పనితీరును పర్యవేక్షించి సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. ఇంటింటికి రక్షిత మంచినీరు అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని చెబుతున్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సాధించాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియకు సంబంధించి అధికారులు సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ కిషన్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియను ముమ్మరం చేయాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు. అనంతరం అమరా ల్యాబ్ పరిశ్రమ తరపున శ్యాంసుందర్రావు 1 లక్ష 68 వేల 582 వందలు, మీనాక్షి షెల్టర్ పరిశ్రమ తరపున ఇమామ్ బక్షి 3 లక్షల 2వేల రూపాయల ఆస్తి పన్నును చెక్కుల రూపంలో కమిషనర్ బి.కిషన్ కి అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పారిశ్రామిక ప్రతినిధులు, గృహ యజమానులు ఎప్పటికప్పుడు ఆస్తి పన్ను చెక్కులు, డీడీలు ,హ్యాండ్ మిషన్ ద్వారా, లేదా ఆన్లైన్లో చెల్లింపులు చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, ఏ ఈ కిష్టయ్య , వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



# పేదలకు సీఎం సహాయ నిధి ఓ వరం

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు సహాయం కోసం కల్పిస్తున్న సంక్షేమమే సీఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి పాండు అన్నారు. స్థానిక మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో గోపులారం గ్రామనికి చెందిన మేతరి మల్లమ్మ భర్త మాణిక్యరావు రూ. 60వేలు సీఎం సహాయ నిధి చెక్కును పాండు, డైరెక్టర్ అమరేశ్వర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నరేందర్ లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అంద జేశారు.

# నూతన ఎంపీఓగా క్రాంతికుమార్

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మండల నూతన ఎంపీఓగా కోట క్రాంతికుమార్ నియమితులయ్యారు. గురువారం ఆయన ఎంపీడీఓ షాకీర్అలీ నుండి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం నూతన ఎంపీఓలకు నియమిచింది. ఇందులో భాగంగా మండలానికి ఎంపీఓను. కెటాయించారు. ఈ సందర్భంగా ఆయనను మండల పరిషత్ సిబ్బంది అభినందించారు



# గ్రామాల్లో అభివృద్ధి పనులు భేష్

## -కర్ణాటక స్టేట్ పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్స్, పంచాయతీ ప్రెసిడెంట్ ల బృందం కితాబు



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

రూరల్ మండలంలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు బాగున్నాయని, ఈ పనులను తమ రాష్ట్రంలో కూడా అమలు చేసుకుంటామని కర్ణాటక స్టేట్ పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్స్, పంచాయతీ ప్రెసిడెంట్ ల బృందం సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని చిన్నగుండవెల్లి, ఇర్కోడ్ గ్రామపంచాయతీలలో పర్యటించి పలు అభివృద్ధి పనులను సందర్శించారు. అనంతరం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగుంది జక్కాపూర్ గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించిన పశువుల పాకలు, గొర్రెల పాకలు, డంపింగ్ షెడ్, గ్రామపంచాయతీ నర్సరీ లతో పాటు, ఇర్కోడ్ లో నిర్మించిన సామూహిక గొర్రెల షెడ్డులు, చెరువు కట్టపై నాటిన ప్లాంటేషన్ సైట్ ను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గుర్రాలగుంది గ్రామంలోని నర్సరీలో ఉన్న మొక్కల పెంపకాన్ని, స్మశాన వాటిక, ఆయిల్ ఫామ్ లతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి మా రాష్ట్రంలోని గ్రామాలను కూడా ఇదేవిధంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక స్టేట్ టీం మేనేజర్ అబూబకర్, ఏపీడీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవోలు యస్.జయరామరాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ మహేందర్ రెడ్డి, ఎంపీవోలు శ్రీనివాసరావు, బి.రజిత, ఏపీవో ఏ.కిషన్ రాజ్, పి. శ్రీనివాస్, ఎ. నాగరాజు, యు, శ్రీనివాస్, సెక్రటరీలు కే. రమాదేవి, యన్.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనంఅమలు చేయాలి



**దుబ్బాక మేజర్ న్యూస్:...**

దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల18న సంగారెడ్డి లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ కాలేజీలలో పనిచేస్తున్న పేషెంట్ కేర్ శానిటేషన్ స్వీపర్ సెక్యూరిటీ తదితరుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వైద్యారోగ్య శాఖలోని మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్ కాలేజీలు తదితర వాటిలో వేలాదిమంది అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్లు సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారని తెలిపారు.గత అనేక సంవత్సరాలుగా వీరి సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే 2021వ సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ,15600 రూపాయలు వారికి ఇవ్వాలి.కానీ రూ,11000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు. పిఎఫ్ ఈ ఎస్ ఐ వాటాలు ప్రభుత్వమే జమ చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్లు పూర్తి వేతనం చెల్లించాలని ప్రభుత్వం కనీస వేతనం నెలకు 26000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్ షూ బెల్ట్ తదితర వాటిని ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు.చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్మెం ట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలని నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 క్యాజువల్ సెలవులు ఇవ్వాలని చట్టం ప్రకారం అందరికీ ప్రావిడెంట్ ఫండ్ ఈ ఎస్ ఐ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక వంద పడకల హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు లావణ్య కార్యదర్శి మ్యాదరి ఇందిర కార్మికులు మహేశ్వరి మల్లవ్వ కమల బాల్ లక్ష్మి జయలక్ష్మి భాగ్య సత్యనారాయణ మహిపాల్ పరశురాములు అనిల్ సతీష్ పాల్గొన్నారు.

# స్వర్ణనిధి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్:**



స్వర్ణ నిధి డిపాజిట్ పథకాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ సుధారాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామంలో స్వర్ణనిధి డిపాజిట్ పథకం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సుధారాణి మాట్లాడుతూ 444 రోజుల ఫిక్స్ డ్ డిపాజిట్ పై సాధారణ ఖాతాదారులకు అత్యధిక వడ్డీ రేటు 7.75 శాతం , సీనియర్ సిటిజన్ ఖాతాదారులకు 8.25 శాతం వడ్డీ రేటు, 9 సంవత్సరాలలో రెట్టింపు పొందే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:..**



అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలో గల శ్రీ.రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో వివాహం జరుపుకున్న ప్రశాంత్-తనూజ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలో గల ఎస్ బి అర్ గార్డెన్స్ లో వివాహం జరుపుకునటువంటి రాగుల వెంకటేష్-హర్షిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ముబారస్ పూర్ లోని ఎం బి అర్ ఎం బి అర్ గార్డెన్ లో వివాహం జరుపుకున్న దోమ ప్రేమలత - నరసింహ రెడ్డి ల కుతురు చైతన్య చెన్న రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ శుభకార్యాలలో చైర్మన్ వెంకటయ్య తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి అక్బర్పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం ఎర్రోళ్ల రాజు సతీష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం..

## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్...

**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:..**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ పాలన సాగిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. ఉప ఎన్నికతో రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ తో ఉన్నారని నిరు పితం అవుతుందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పేట డివిజన్ సమతా కాలనీలో 4,5,6,7,8 వార్డులలో ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడానికి రాష్ట్రం ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు మంత్రులు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు నియోజకవర్గం ఇన్చార్జిలు పార్టీ నాయకులు సమిష్టి కృషితో పనిచేయడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిపారు.ఇదే ఊపుతో రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి కొనసాగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు ప్రగతిపై సమీక్షా



(మొదటి పేజీ తరువాయి..)

వివరాలు సమర్పించినట్లయితే పార్లమెంట్లో మాట్లాడి వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. దుబ్బాక నియోజక వర్గంలో 998 రెండు పడక గదుల ఇళ్లు కట్టి ఉన్నాయని, 600 మంది లబ్ధిదారుల ఇళ్లు మంజూరు చేయగా, మిగిలిన ఇళ్లలో ఉంటున్న వారిలో అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 11201శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, మొదటి విడతలో 10300 ఇళ్లకు నిర్మాణ స్థాయిలవారీగా నిధులు మంజూరయ్యాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖలో 2025 ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల చొప్పున 75 అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యాయనీ, సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అందులో స్థలం సమస్యలు ఉన్నవాటిని కలెక్టర్ పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు 37 గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కాగా అందులో 18 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలుపగా, జిల్లాలో 50 సంవత్సరాలు పూర్తయిన మరియు ఇంకా పూర్తిగా జిపి భవనాలు లేని గ్రామాల వివరాలను, పెండింగ్ ఎంపి లాండ్ వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపి లాండ్ నిధులతో ఎక్కడ పనులు మంజూరు అయ్యాయో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2019-20 నుండి మంజూరై పెండింగ్ లో ఉన్న లోకసభ పనులను వెంటనే పూర్తి చేయాలని, ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలాచూడాలని, పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు అలసత్వం వహించకుండా హెచ్చరించి పనులు పూర్తి చేసేలా చూడాలని యంపి అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ స్కూల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారుల విస్తరణ పనులను రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపట్టాలని, గోసాన్ పల్లి సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు సహకారం అందించాలని, మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని చివరి గ్రామాల వరకు కాలువలు, చెరువుల ద్వారా నీళ్లు అందించాలని, పియం సూర్యఘర్ పథకం దుద్దెడ లో అమలు చేసే ప్రణాళికను త్వరగా చేయాలని, జిల్లాలోని చిన్న, వెనుకబడిన పంచాయితీలు, గ్రామాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో లాంటి పంటలను సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటుగా ములుగు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్న యువ రైతులను అదర్శంగా చూపి మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టూలెట్లను ఏర్పాటు చేయాలని, సదరం క్యాంపు కొరకు వచ్చే బాధితులను సహాయసహకారాలు అందించాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతుల ధాన్యం లోడును దించుకోవడంలో మిల్లర్లు రైతులను తరుగు పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి వచ్చిందని, ఎలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అలా కాకుండా స్థానికంగా చేప పిల్లల పెంపకం కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని, తద్వారా మత్స్యకారులకు నాణ్యమైన తెలంగాణ చేప పిల్లలను అందించగలమని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, యంసీహెచ్ లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేయని సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారని, వాటిని రికవరీ చేయాలని, రోగులకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా అలాంటి వారెవరు ఆసుపత్రి ఆవరణలో లేకుండా కఠినంగా వ్యవహరించాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గజ్వేల్ ఆసుపత్రి నిధుల వివరాలను అందించాలని ఆదేశించారు. లక్ష పైగా కార్మికులు ఉన్నచోట ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేస్తారని, వారి వివరాలను సమర్పిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి కొరకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ది పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేనేత కార్మికుల కోసం అప్రెల్ పార్క్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాటన్ కొనుగోలులో తేమశాతం చూపుతూ రైతులను మిల్లర్లు ఇబ్బందులు గురిచేయకుండా చూడాలని, మిల్లులోపలికి వచ్చిన లారీలపై కవర్లు కప్పే బాధ్యత మిల్లర్లు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎక్కడ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను యంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయా శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ.19.59లక్షల పాన్‌మసాలా దొంగతనం కేసులో

# ఇద్దరు దుండగులు అరెస్ట్

న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్



కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తుండగా రూ.19.59 లక్షల విలువైన పాన్‌మసాలాను చోరీ చేసిన ఇద్దరు దుండగులను హద్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.

న్యాల్కల్ మండలంలోని గంగువార్ గ్రామ శివారులో ఈ నెల 10న మధ్యాహ్నం సమయంలో జరిగిన ఈ దొంగతన ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు దశలో సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈదొంగతనంలో పాలుపంచుకున్న మరికొందరు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ తెలిపారు. కేసు వివరాలను ఆయనతో పాటు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హణమంతు గురువారం మీడియాకు వెల్లడించారు.పాన్‌మసాలా ట్రక్కును ఆపి చోరీకి పాల్పడిన నిందితుల నుండి కొన్ని ఆధారాలు, వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీఎస్పీ సైద్ నాయక్ తెలిపారు.

# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

## వియెన్ డాంగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు వారాల కార్యశాల నిర్వహణ



**పటాన్ చెరు మేజర్ న్యూస్.**

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హొచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్ %-% చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి' అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు. రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడానికి, ప్రయోగాలు చేయడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు. కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా వస్తాయో యువకులు గ్రహించినప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు. నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నించడానికి, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం, వాతావరణం ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది' అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు. వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు. దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో, డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యా భాగస్వామ్యాలను పెంపొందించడంలో, విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నాలు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.

## సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి



**మెదక్ మేజర్ న్యూస్ ...**

కౌడిపల్లి మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందో లేదో నని స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కింద ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి భయాందోళన లేకుండా కొనుగోలు కేంద్రాలకు తేవాలని ఆయన కోరారు. అలాగే ధాన్యం తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా, గోదాముల్లో నిల్వ సదుపాయాలు ఉన్నాయా, గన్ని బ్యాగ్ లు సమృద్ధిగా ఉన్నాయా వంటి అంశాలను ఆయన పరిశీలించారు. అధికారులు రైతులకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ, సివిల్ సప్లైస్, మార్కెటింగ్ శాఖ అధికారులలో పాల్గొన్నారు.

## వాచ్‌మెన్ శేఖర్ విధుల నుంచి తొలగింపు..

### సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్ ఘటనపై కలెక్టర్ ఆదేశాలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట్ ఎస్సీ/ఎస్టీ బాలుర హాస్టల్‌లో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంఘటనపై పూర్తి నివేదికను కోరుతూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ అందించిన వివరాల ప్రకారం, నవంబర్ 12 రాత్రి హాస్టల్ వాచ్‌మెన్ శేఖర్ మద్యం సేవించి, వండిన అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటన చోటుచేసుకుంది. సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి .జానకి దేవి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనకు బాధ్యుడైన వాచ్‌మెన్ శేఖర్‌ను విధుల నుండి తక్షణమే తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కాంట్రాక్టర్‌కు హెచ్చరిక జారీచేశారు. ప్రతిరోజు హాస్టల్ పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యాయుని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాల్సిందిగా ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాలను పర్యవేక్షించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## యువజన వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ......



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

ఈనెల 18 న జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో నిర్వహించనున్న యువజన ఉత్సవాల పోస్టర్లను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హైమావతి తో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా క్రీడలు మరియు యువజన అధికారి వెంకట నరసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మేజర్ న్యూస్గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామకార్యదర్శులు సహకరించాలని డీపీఓ యాదయ్య అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో గ్రామపంచాయితీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అనంతరం గ్రామకార్యదర్శులతో సమావేశం నిర్వహించి, పలు పిర్యాదులపై విచారణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగవంతం, పన్నుల వసూలు, శానిటేషన్, నూతన గృహాలకు అనుమతులపై సూచనలించారు. నిభంధనలకు విరుద్ధంగా పంచాయితీ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ సురేష్బాబు, ఎంపీడీఓ షాకీర్అలీ, ఎంపీఓ క్రాంతికుమార్, గ్రామకార్యదర్శి వెంకటరాములు తదితరులున్నారు.



## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ.

**వట్టుపల్లి ,సూర్యా మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని దరఖాస్తు పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గురువారం నాడు మార్కింగ్ చేసి, భూమి పూజ నిర్వహించినారు .ఉపాధి హామీ పథకంలో రూపాయలు 20 లక్షలు, ప్రభుత్వము మంజూరు చేసినట్లు,మండల అభివృద్ధి అధికారి అంజయ్య తెలిపినారు. మరుగుదొడ్డి నిర్మాణానికి మరో రెండు లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజయ్య, గ్రామ కార్యదర్శి విజయ ,ఏ ఈ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కొమ్ము కిషన్ మరణం బాధాకరం

**తొగుట:**



తెలంగాణ ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఘనపూర్ కు చెందిన కొమ్ము కిషన్ (50) అకాల మరణం తీరని లోటని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు..అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన కొమ్ము కిషన్ భౌతిక కాయనికి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిషన్ మరణం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు విచారం వ్యక్తం చేయడం జరిగిందని, ఆయన సహకారం తో వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు..2001 నుంచి టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ టిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని, ఉద్యమ కాలంలో జైలుకు సైతం వెళ్లాడని గుర్తు చేశారు. కిషన్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని.. తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, ఘనపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా, వార్డ్ మెంబర్ గా పనిచేశారన్నారు. ఆయన భార్య లక్ష్మి తో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలను ఓదార్చారు... బి ఆర్ ఎస్ పార్టీకి ఎంతో వెన్నుదన్నుగా ఉన్న కిషన్ మరణం పార్టీకి తీరనిలోటని.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు చిలువేరి మల్లారెడ్డి, కుర్మ యాదగిరి, బోధనం కనకయ్య, సిరినేని గోవర్ధన్ రెడ్డి, గంగనిగల్ల మల్లయ్య, కొమ్ము శరత్, మంగ నర్సింలు, ఎల్లం, బాలరాజు, నరేందర్ గౌడ్, యాదగిరి, రాజశేఖర్, మల్లేశం గౌడ్, రాంబాబు తదితరులున్నారు.